కేపిటల్ హెల్త్ వారి ఆర్థిక సహాయ పాలసీ
సరళ భాషా సారాంశం

కేపిటల్ హెల్త్ ఆర్థిక సహాయ పాలసీ/ప్రోగ్రామ్ (FAP) అనేది అర్హులైన రోగులకు కేపిటల్ హెల్త్ అందించే ఆరోగ్య సంరక్షణ సేవలపై పాక్షికంగా లేదా పూర్తిగా రాయితీ అందించడానికి ఉద్దేశించినది. ఆర్థిక సాయం కోరుకునే రోగులు ఈ ప్రోగ్రామ్ కోసం దరఖాస్తు చేసుకోవాలి, దాని వివరాలు ఇక్కడ క్లుప్తంగా ఇవ్వబడ్డాయి.

<u>అర్హత గల సేవలు</u> – కేపిటల్ హెల్త్ ద్వారా అందించే, కేపిటల్ హెల్త్ ద్వారా బిల్ చేయబడే ఆరోగ్య సంరక్షణ సేవలు. FAP కేవలం కేపిటల్ హెల్త్ ద్వారా బిల్ అయ్యే సేవలకు మాత్రమే వర్తిస్తుంది. వైద్యులు లేదా ల్యాబ్స్ వంటి ఇతర ప్రొవైడర్ల ద్వారా విడిగా బిల్ చేసే ఇతర సేవలు FAP కిందకు రావు.

<u>అర్హులైన రోగులు</u> – అర్హత గల సేవలు పొందుతూ, పూర్తి చేసిన ఆర్థిక సహాయ దరఖాస్తును (సంబంధిత పత్రాలు/సమాచారం సహా) సమర్పించి, కేపిటల్ హెల్త్ ద్వారా ఆర్థిక సహాయానికి అర్హులుగా నిర్ధారించబడిన రోగులు.

<u>దరఖాస్తు చేసుకోవడం ఎలా</u> – FAP, సంబంధిత దరఖాస్తు ఫామ్ దిగువ పేర్కొన్న విధంగా పొందవచ్చు/పూర్తి చేయవచ్చు/సమర్పించవచ్చు:

1. కేపిటల్ హెల్త్ ప్రధాన ఔట్‌పేషెంట్ రిజిస్ట్రేషన్ డెస్క్ లేదా క్యాషియర్ కార్యాలయంలో పొందవచ్చు.
2. 609-394-6023 నంబర్‌లో కేపిటల్ హెల్త్ పేషెంట్ అకౌంట్స్ విభాగానికి కాల్ చేసి, పత్రాలు మీకు మెయిల్ చేయమని అభ్యర్థించవచ్చు.
3. మెయిల్ ద్వారా/లేదా వ్యక్తిగతంగా సందర్శించి పత్రాలు అభ్యర్థించండి: 750 బ్రన్స్‌విక్ అవెన్యూ, ట్రెంటన్, NJ 08638లోని కేటల్ హెల్త్ రీజినల్ మెడికల్ సెంటర్‌లోని ప్రధాన లాబీలో ఉన్న కేపిటల్ హెల్త్ క్యాషియర్ కార్యాలయం లేదా వన్ కేపిటల్ వే, పెన్నింగ్టన్, NJ 08534లో ఉన్న కేపిటల్ హెల్త్ మెడికల్ సెంటర్ – హోప్‌వెల్‌లోని ప్రధాన అంతస్తు. (కేపిటల్ హెల్త్ ఆర్థిక సహాయ విధానం కూడా మెయిల్ ద్వారా అభ్యర్థనపై, లేదా వ్యక్తిగతంగా, ఈ రెండు ప్రదేశాలలో దేనిలోనైనా అందుబాటులో ఉంటుంది.)
4. కేపిటల్ హెల్త్ వెబ్‌సైట్ నుంచి పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోండి: https://www.capitalhealth.org
5. పూర్తి చేసిన దరఖాస్తులు (దరఖాస్తు సూచనలలో పేర్కొన్న అన్నిడాక్యుమెంటేషన్/సమాచారంతో) ఈ చిరునామాకు మెయిల్ చేయండి: కేపిటల్ హెల్త్ పేషెంట్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్, 750 బ్రన్స్‌విక్ అవెన్యూ, ట్రెంటన్, NJ 08638; లేదా పైన #3లో పేర్కొన్న రెండు చిరునామాలలో దేనికైనా వ్యక్తిగతంగా అందజేయండి.

<u>ఆర్థిక సహాయ అర్హత నిర్ధార</u> – సాధారణంగా అర్హులైన వ్యక్తుల కుటుంబ ఆదాయం ఫెడరల్ ప్రభుత్వ ఫెడరల్ పేదరిక మార్గదర్శకాల (FPG)లో 200%కి సమానంగా లేదా అంతకంటే తక్కువగా ఉన్నప్పుడు, వారు స్లైడింగ్ స్కేల్ ఆధారంగా ఆర్థిక సాయానికి అర్హులు అవుతారు. <u>ఆర్థిక సహాయానికి అర్హత అంటే అర్హులైన వ్యక్తుల సంరక్షణ పూర్తిగా లేదా పాక్షికంగా భరించబడుతుంది, బీమా చేయించుకున్న వ్యక్తులకు "సాధారణంగా బిల్ చేసిన మొత్తాల" (AGB) కంటే వారికి ఎక్కువ బిల్ చేయబడదు (AGB, ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ ద్వారా IRC సెక్షన్ 501 (r)లో నిర్వచించినట్టు).</u> కేవలం కుటుంబ ఆదాయం, FPG ఆధారంగా ఆర్థిక సహాయ స్థాయిలు ఈ దిగువ పేర్కొన్న విధంగా ఉంటాయి:

- FPGలో 0 నుంచి 200% వరకు కుటుంబ ఆదాయం
  పూర్తి ఆర్థిక సహాయం, రోగికి $0 బిల్ చేయబడుతుంది.

- FPGలో 200 నుంచి 300% వరకు కుటుంబ ఆదాయం
  పాక్షిక ఆర్థిక సహాయం, రోగికి AGB గరిష్టంగా బిల్ చేయబడుతుంది.

గమనిక: FPGకి మించిన ఇతర ప్రమాణాలు కూడా పరిగణించబడతాయి (అంటే నగదు లేదా నగదుగా మార్చగల ఇతర ఆస్తుల లభ్యత, నెలవారీ గృహ ఖర్చులతో పోలిస్తే అదనపు నెలలవారీ నికర ఆదాయం), ఇవి పైన పేర్కొన్న వాటి మినహాయింపులకు దారితీయవచ్చు. కుటుంబ ఆదాయం నివేదించకపోతే, రోజువారీ అవసరాలు ఎలా తీరుతున్నాయో ఆ సమాచారం అవసరం అవుతుంది. సమర్పించిన పూర్తి చేసిన దరఖాస్తులను కేపిటల్ హెల్త్ పేషెంట్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్ సమీక్షించి, కేపిటల్ హెల్త్ ఆర్థిక సహాయ విధానానికి అనుగుణంగా ఆర్థిక సహాయ అర్హతను నిర్ధారిస్తుంది. అసంపూర్ణ దరఖాస్తులు పరిగణించబడవు, కానీ దరఖాస్తుదారులకు తెలియజేసి అసంపూర్తిగా ఉన్న పత్రాలు/సమాచారాన్ని సమర్పించడానికి అవకాశం ఇవ్వబడుతుంది.

కేపిటల్ హెల్త్ తన FAP, FAP దరఖాస్తు ఫామ్ దాని FAP సరళ భాషా సారాంశాన్ని ఇతర భాషలలోకి కూడా అనువదిస్తుంది. కేపిటల్ హెల్త్‌ను ఉపయోగించుకునే అవకాశం ఉన్న వ్యక్తుల జనాభాలో, కేపిటల్ హెల్త్ సేవలు అందించే కమ్యూనిటీ నివాసితుల ప్రాథమిక భాష 5 శాతం లేదా 1,000; ఈ రెండింటిలో ఏది తక్కువైతే అది, ప్రాతినిధ్యం వహించే చోట ఈ అనువాదం చేయబడుతుంది. అనువదించిన ప్రతులు దిగువ అడ్రస్‌లో వ్యక్తిగతంగా అభ్యర్థించడం ద్వారా లేదా కేపిటల్ హెల్త్ వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంటాయి.

సాయం, మద్దతు లేదా ప్రశ్నల కోసం దయచేసి కాల్ చేయండి: కేపిటల్ హెల్త్ పేషెంట్ అకౌంట్స్ డిపార్ట్‌మెంట్, 609-394-6023; మీరు స్వయంగా సందర్శించాలనుకుంటే, కేపిటల్ హెల్త్ క్యాషియర్ కార్యాలయానికి రావచ్చు. ఇది కేపిటల్ హెల్త్ రీజినల్ మెడికల్ సెంటర్ (750 బ్రన్స్‌విక్ అవెన్యూ , ట్రెంటన్, NJ 08638) లోని ప్రధాన లాబీలో, సోమవారం నుంచి శుక్రవారం వరకు మధ్యాహ్నం 1:30 నుంచి సాయంత్రం 4:30 వరకు, లేదా కేపిటల్ హెల్త్ మెడికల్ సెంటర్ – హోప్ వెల్ (వన్ కేపిటల్ వే, పెన్నింగ్‌టన్ , NJ 08534) లోని ప్రధాన అంతస్తులో సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 8:00 నుంచి మధ్యాహ్నం 12:00 వరకు అందుబాటులో ఉంటుంది.